
ధర్నా చేస్తున్న గ్రామస్తులు

## కంకరమిల్లును మూసివేయాలని ధర్నా

కేసముద్రం, జూన్ 11 : మండలంలోని అర్పనపల్లి గ్రామ సమీపంలోని కంకర మిల్లును మూసివేయాలని మంగళవారం గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామ సమీపంలో ఉన్న సద్గురు స్టోన్ కంకర మిల్లులో సోమవారం రాత్రి 10 గంటల సమయంలో భారీ స్థాయిలో రింగ్ బ్లాస్టింగ్ చేయడంతో గ్రామస్తులందరూ భయంతో ఇండ్ల నుంచి పరుగులు పెట్టినట్లు తెలిపారు. బ్లాస్టింగ్‌తో కొంతమంది ఇండ్ల గోడలకు బీటలు వారినట్లు తెలిపారు. వెంటనే కంకరమిల్లు ఎన్‌వోసీ అనుమతులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న ఎస్సై వంశీధర్, ఎమ్మార్వో దామోదర్ ఘటనా స్థలాన్ని పరిశీలించి మైనింగ్ అధికారులతో విచారణ చేయించి చర్యలు తీసుకుంటామని చెప్పడంతో గ్రామస్తులు ధర్నాను విరమించారు.


క్రీడాకారులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎస్సై జీనత్ కుమార్

## క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్

గార్ల, జూన్ 11 : విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఎస్సై జీనత్‌కుమార్ అన్నారు. మంగళవారం గార్ల మండల కేంద్రంలో బాస్కెట్ బాల్ సమ్మర్ క్యాంపు ముగియడంతో విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలతో విద్యార్థుల్లో పోటీతత్వం అలవడుతుందన్నారు. సమ్మర్ క్యాంపులో నేర్చుకున్న బాస్కెట్ బాల్ శిక్షణ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఫిజికల్ డైరెక్టర్ రామన్న, జాతీయ స్థాయిలో గోల్డ్ మోడల్ సాధించిన సాంబమూర్తి, బాస్కెట్ బాల్ అసోసియేషన్ క్రీడకారులు తోడేటి రాము, ప్రశాంత్, చంద్రశేఖర్, ఉమేశ్, అశిష్‌జైన్, పవన్ పాల్గొన్నారు.

## తమిళ నాడు బృందం అధ్యయనం

వరంగల్, జూన్ 11 : నగరంలోని పలు ప్రాంతాల్లో తమిళనాడుకు చెందిన మున్సిపల్ అధికారుల బృందం మంగళవారం పర్యటించింది. పారిశుధ్య విధానాల అమలు తీరును అధ్యయనం చేశారు. అమ్మవారిపేటలోని మానవ మల వ్యర్థాల శుద్ధీకరణ ప్లాంట్‌ను సందర్శించారు. మానవ మల వ్యర్థాల శుద్ధి విధానాలను అడిగితెలుసుకున్నారు. కార్పొరేషన్‌లో మేయర్ గుండు సుధారాణిని అధికారుల బృందం కలిశారు. పారిశుధ్య వ్యవస్థలో అవలంబిస్తున్న కొత్త విధానాలను ఆమె వారికి వివరించారు. ఆయా అధికారులను మేయర్ సన్మానించారు. అనంతరం క్యాంప్ కార్యాలయంలో కమిషనర్ అశ్విని తానాజీవాకడేను కలిశారు. సీఎంహెచ్‌వో డాక్టర్ రాజేశ్, ఆస్కీ ప్రతినిధులు రాజ్‌మోహన్, ఓం ప్రకాశ్ తదితరులు ఉన్నారు.

## 'నీట్ ఫలితాలపై విచారణ జరపాలి'

కాశీబుగ్గ, జూన్ 11: నీట్ ఫలితాల్లో జరిగిన అవకతవకలపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సయ్యద్‌వల్లి ఉల్లా ఖాద్రీ డిమాండ్ చేశారు. కాశీబుగ్గ చౌరస్తాలో మంగళవారం ఆందోళన చేశారు. ఈ నెల 4న విడుదలైన ఫలితాల్లో 67 మంది విద్యార్థులకు 720/720 మార్కులు రావడం అనుమానాస్పదంగా ఉందన్నారు. హర్యానాలోని పరీక్ష కేంద్రం లో ఒకే గదిలో పరీక్ష రాసిన విద్యార్థుల్లో పక్కపక్కనే కూర్చున్న వారిలో 8 మందికి 720 మార్కులు రావడంప్రశ్నార్థకంగామరిందన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**సవరణ**
ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా తేది: 08-06-2024 నందు ప్రచురించబడిన కెనరా బ్యాంకుకు సంబంధించిన వెహికిల్ ఆక్షన్ సేల్ నోటీసు నందు 4వ నెంబరు పేరు సిహెచ్. అశోక్‌కుమార్ తండ్రి: సిహెచ్. రామకిషన్‌కు బదులుగా చిందాలియా అరుణ్, తండ్రి: సిహెచ్. రామకిషన్‌గా చదువుకోగలరు. యజమాని పేరు : చిందాలియా అరుణ్, తండ్రి: రామకిషన్
సం/- ఆథరైజెడ్, కెనరా బాంక్

**CHANGE OF NAME**
★I, KOMANDLA DEVENDER REDDY, S/o. KOMANDLA YAKUB REDDY, M/o. KOMANDLA UPENDRA (New Name), previously KOMALLA DEVENDER, S/o. KOMALLA YAKAIAH, M/o. KOMALLA UPENDRA (Old Name), R/o. H.No. 11-12-613, Road No. 13B, "O" City, Warangal Dist.-506002, T.S., and solemnly declare.
NTW-17110

**కావలెను**
★HIV Prevention Programeలో పని చేయుటకు అనుభవం గల Female GNM & ORWలు కావలెను. Send your Resume on or before 15/6/2024, rdmm.wgl@gmail.com, Cont: 9849688581, 9959711470.
NTW-00

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**For Classified Ads**
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
JANGAON
9182777565


గోపతండాలో లీకవుతున్న మిషన్ భగీరథ నీరు


గోపతండాలో సీసీ రోడ్డు పక్కన మురుగు


మిషన్ భగీరథ గేట్‌వాల్‌లో నిలిచిన మురుగునీరు

# తండాల్లో దుర్గంధం

- ఎక్కడికక్కడ పేరుకుపోయిన చెత్తాచెదారం
- మురుగు నీరు పారి సీసీ రోడ్లపై దుర్వాసన
- భగీరథ పైపులైన్ల లీకేజీ.. కలుషితమవుతున్న తాగునీరు


గోపతండాలో సీసీ రోడ్లపై పారుతున్న మురుగునీరు


అజ్మీరతండాలో సీసీ రోడ్డుపై మురుగునీరు

నర్సింహులపేట, జూన్ 11: అసలే వానకాలం.. ఎక్కడికక్కడ నిలిచి మురుగునీరు.. ఈగలు, దోమల స్వైర విహారం.. మిషన్ భగీరథ పైపు లైన్ లీకేజీ.. నీరంతా వృథా.. మరోపక్క వీధి దీపాలు లేక సాయంత్రమైతే అంధకారంలో మగ్గుతూ ఇబ్బంది పడుతున్నారు. మండలంలోని గోపతండా, అజ్మీరాతండా వాసులు. ఆయా తండాల్లో ఎక్కడ చూసినా చెత్తా చెదారం, మురుగునీళ్లే కనిపిస్తున్నాయి. డ్రైనేజీలు లేకపోవడంతోపాటు ప్రజలకు ఇంకుడు గుంతల నిర్మాణంపై అవగాహన కల్పించకపోవడంతో మురుగు నీరంతా సీసీరోడ్లపై పారుతూ జనం నడవలేని దుస్థితి నెలకొన్నది. దుర్వాసన వెదజల్లుతున్నది. ఆరు నెలలుగా పంచాయతీ నిర్వహణకు నిధులు లేకపోవడం, గ్రామ కార్యదర్శుల నిర్లక్ష్యం వల్ల ప్రజలు అవస్థలు పడుతున్నారు. స్థానికంగా ఉండి సమస్యలను పరిష్కరించాల్సిన కార్యదర్శులు అందుబాటులో ఉండడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అదే విధంగా గోపతండా వద్ద జాతీయ రహదారి పక్కన గేట్ వాల్వ్‌లో మురుగునీరు నిల్వడంతోపాటు పైపులైన్ పగిలి నీరు వృథాగా పోతున్నది. ఈ విషయంపై ఎంపీవో సోంలాల్ మాట్లాడుతూ.. గ్రామాలను సందర్శించి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

## సర్కారు స్కూళ్లను సద్వినియోగం చేసుకోవాలి


డోర్నకల్ : బొడ్రాయితండా బడిబాట నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

డోర్నకల్, జూన్ 11 : ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతున్నదని బొడ్రాయితండా ఎంపీయూపీఎస్ ఉపాధ్యాయుడు, యూటీఎఫ్ మండల అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారంబొడ్రాయితం డాలో ఇంటింటికీ బడీడు పిల్లలను బడిలో చేర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత పాఠ్య పుస్తకాలు, రెండు జతల యూనిఫామ్స్, నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తుమ్మల వెంకటప్పయ్య, కాసు మారెడ్డి, సత్య నారాయణ పాల్గొన్నారు.

**ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య**

మహబూబాబాద్ రూరల్ : ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందుతున్నదని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు అన్నారు. మంగళవారం ఆయన పట్టణ శివారులోని శనిగపురం ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నోట్ బుక్స్, యూనిఫామ్స్‌ను సకాలంలో అందజేయాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. సెక్టోరియల్ ఆఫీసర్ సుధాకర్, హెచ్‌ఎం దాశరథి శ్రీధర్, ఉపాధ్యాయులు రంజాన్‌అలీ పాల్గొన్నారు.


మహబూబాబాద్ రూరల్ : పాఠశాలలో నోట్‌బుక్స్ స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న డీఈవో రామారావు

## భూ సమస్యలను పరిష్కరించాలి

తొర్రూరు, జూన్ 11 : జిల్లాలోని 18 మండలాల్లో ధరణి పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు చొరవ తీసుకోవాలని జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ మంగళవారం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. జిల్లాలో 2200 వరకు భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులు కలెక్టరేట్‌లో సుమారు ఏడు నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయని, దీంతో వానకాలం సాగుకు అనేక మంది రైతులు రుణాలు పొందలేకపోయారని అన్నా రు. వివిధ కేటగిరిలో పెండింగ్‌లో ఉన్న ధరణి భూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. దీంతో పాటు తొర్రూరు మండలంలో జీలుగ విత్తనాల బ్లాక్ మార్కెటింగ్ దందాపై విజిలెన్స్‌తో విచారణ జరిపించాలని కోరారు.

## ఏఈవోలను తిరిగి విధుల్లోకి తీసుకోవాలి

మహబూబాబాద్ రూరల్, జూన్ 11 : అన్యాయంగా సస్పెండ్ చేసిన ముగ్గురు ఏఈవోలను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు వడ్డెబోయిన శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తొర్రూరు మండలంలో పచ్చిరొట్ట విత్తనాల పంపిణీలో జరిగిన అవకతవకల్లో ఏఈవోలకు ఎలాంటి సంబంధం లేదని, స్టాక్ వివరాలన్నీ మండల వ్యవసాయ అధికారి పోర్టల్‌లో ఉన్నాయన్నారు. సేల్ పాయింట్ ఆపరేటర్లు ఏవో లాగిన్‌లోని యూజర్ ఐడీ, పాస్‌వర్డ్ ద్వారా బస్తాలను ముందుగానే విక్రయించినట్లు తెలిపారు. ఈ జీలుగ విత్తనాల విక్రయంతో ఏఈవోలకు ఎలాంటి సంబంధం లేదన్నారు. వెంటనే ఉన్నతాధికారులు దీనిపై పూర్తి విచారణ చేసి ఏఈవోలకు తగిన న్యాయం చేయాలని కోరారు.

**ఏఈవోలను విధులల్లో తీసుకోవాలి**

తొర్రూరు మండలంలోని సస్పెన్షన్‌కు గురైన ముగ్గురు ఏఈవోలను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని మంగళవారం పట్టణ శివారులో ఏటిగడ్డతండా రైతు వేదిక వద్ద జిల్లాలోని ఏఈవోలు నల్లబ్యాడ్జిలతో నిరసన చేపట్టారు. జీలుగ విత్తనాలు వ్యాపారులకు విక్రయించడంలో ఏఈవోలకు ఎలాంటి సంబంధం లేకున్నా, బాధ్యులను చేసి సస్పెండ్ చేయడం తగదన్నారు. ఈ ఘటనపై కలెక్టర్ పూర్తిస్థాయి విచారణ జరిపించి ఏఈవోలకు న్యాయం చేయాలని కోరారు.


రైతు వేదిక ముందు నిరసన చేస్తున్న ఏఈవోలు

## బీఆర్ఎస్ నాయకుడిపై దాడి

నల్లబెల్లి, జూన్ 11: భూ వివాదంలో బీఆర్ఎస్ నాయకుడిపై ప్రత్యర్థులు మారణాయుధాలతో దాడి చేసిన ఘటన మండలంలో జరిగింది. బాధితుడి కథనం ప్రకా రం.. భూ వివాదంలో మూడు చెక్కలపల్లెకి చెందిన బీఆర్ఎస్ మాజీ గ్రామ అధ్యక్షుడు ధరావత్ భోజ్యానాయక్‌పై అదే గ్రామానికి చెందిన గుగులోత్ లక్ష్మణ్, గుగులోత్ వెం కన్న, గుగులోత్ సమ్మయ్య, గుగులోత్ అగ్ని, తేజావత్ బాలాజీ, మూడు యాకూబ్ మారణాయుధాలతో దాడి చేశారు. బాధితుడికి నర్సంపేటకు తరలించారు. భోజ్యానాయక్ ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామారావు తెలిపారు.


గాయపడిన భోజ్యానాయక్

## విత్తన కుంభకోణంపై సమగ్ర విచారణ జరిపించాలి

తొర్రూరు, జూన్ 11 : విత్తన కుంబకోణంపై స్థానిక ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి జోక్యం చేసుకుని సమగ్ర విచారణ చేయించాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్(ప్రజా పంథా) జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సుమారు 1600 బస్తాల పచ్చిరొట్ట విత్తనాలను బోగస్ పేర్లతో ఇతర రాష్ట్రాల్లో అమ్ముకున్న వ్యవసాయశాఖ అధికారులు.. ఇప్పుడు తప్పు మాది కాదంటే మాది కాందటూ పరస్పర విరుద్ధ ప్రకటనలు చేయడం సరికాదు. ఇంత పెద్ద కుంభకోణం విషయంలో రైతుల, ప్రజాప్రయోజనాల దృష్ట్యా ఎమ్మెల్యే జోక్యం చేసుకుని సమగ్ర విచారణకు విచారణకు ఆదేశించాలని కోరారు. దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరారు. లేకపోతే ఐక్యంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. తొర్రూరు పట్టణంలో ప్రభుత్వ కార్యాలయాల తరలింపు, ఎస్‌టీవో కార్యాలయం ఏర్పాటు, ఫైర్ స్టేషన్ మంజూరు, పెద్ద చెరువును ట్యాంక్‌బడ్‌గా మార్పు వంటి సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన, నాయకులు బండపల్లి వెంకటేశ్వర్లు, పల్లెల పాపారావు, ఇరుగు అనిల్, చింతా నవీన్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రవి

## అస్సాం రాష్ట్ర మహిళా సంఘాల ప్రతినిధుల సందర్శన

నర్సంపేట రూరల్, జూన్ 11: మండలంలోని రెండు గ్రామాల వీవో సంఘాలను మంగళవారం అస్సాం రాష్ట్ర మహిళా సంఘాల ప్రతినిధులు పరిశీలించారు. నాగుర్లపల్లి ప్రియదర్శిని, ముత్తోజిపేట ప్రగతి వీవో సంఘాలను వీరు పరిశీలించారు. ఎంసీఎల్ఎఫ్, ఈసీ మెంబర్స్, ఓబీఎస్ మెంబర్స్, యంగ్ ప్రొఫెషనల్స్ బృంద సభ్యులు చర్చించారు. సంఘం, సమావేశాల తీరు, బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి, అప్పుల మంజూరు, ఆధార్ సీడింగ్, సామాజిక, ఆర్థిక, ఇతర ప్రభుత్వ పథకాలపై బృందం సభ్యులు మహిళలతో మాట్లాడారు. ఇక్కడి ఆచారవ్యవహారాలు బాగున్నాయంటూ కితాబిచ్చారు. ఏపీఎం కుందేళ్ల మహేందర్, సీసీ లు శోభ, వనమ్మ, యాకూబ్, మహేందర్ పాల్గొన్నారు.


వీవో సంఘాన్ని పరిశీలిస్తున్న అస్సాం రాష్ట్ర మహిళా సంఘాల ప్రతినిధుల బృందం

# మోగిన బడిగంట..

- నేటి నుంచి పాఠశాలలు పున:ప్రారంభం
- ఇప్పటికే కొనసాగుతున్న బడిబాట కార్యక్రమం
- శనిగపురం పాఠశాలలో ఉచిత పుస్తకాలు పంపిణీ చేయనున్న కలెక్టర్

మహబూబాబాద్ రూరల్, జూన్ 11 : బడిగంటకు వేళయింది. వేసవి సెలవులు ముగిశాయి. నేటి పాఠశాలలు పున:ప్రారంభం కానుండడంతో విద్యార్థులు బడిబాట పట్టనున్నారు. సర్కారు స్కూళ్లల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఈ నెల 6 నుంచి జిల్లాలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారని, సకల సౌకర్యాలతో నాణ్యమైన విద్య అందుతున్నదని ఉపాధ్యాయులు ఇంటింటికీ తిరుగుతూ విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలని కోరుతున్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో టీమ్‌వారీగా విద్యార్థుల నమోదు ప్రక్రియను పర్యవేక్షిస్తున్నారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన కోసం అమ్మ ఆదర్శ పాఠశాల పనులను స్వయం సహాయక సంఘాల సభ్యులతో చేయిస్తున్నది. ఇప్పటికే ఈ పనులు తది దశ చేరాయి. పాఠశాలల్లో విద్యార్థులకు తాగునీరు, మరుగుదొడ్ల సదుపాయం కల్పిస్తున్నారు. జిల్లాని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆహ్లాదకర వాతావరణంలో పాఠశాలలను పునఃప్రారంభించేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. పాఠశాలల ప్రారంభం నేపథ్యంలో మహబూబాబాద్ పట్టణ శివారులోని శనిగపురం ప్రాథమిక పాఠశాలలో కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, ఎమ్మెల్యే మురళీనాయక్ విద్యార్థులకు నోట్‌బుక్స్‌ను, యూనిఫామ్‌లను పంపిణీ చేయనున్నారు.

### కొనసాగుతున్న బడిబాట..

చిన్నగూడూరు, జూన్11 : మండల కేం ద్రంతో పాటు ఉగ్గంపల్లి, జయ్యారం, మంగోరిగూడెం, గుండంరాజుపల్లి గ్రామాల్లో బడిబాట కార్యక్రమం కొనసాగుతున్నది. ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు మంగళవారం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పాఠశాలలపై విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎంలు రవికుమా ర్, ఎస్ ప్రవీణ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పా ఠశాలల్లోనే మెరుగైన సౌకర్యాలు ఉన్నాయని, పిల్లలను చేర్పించాలని కోరారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులున్నారు.


అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయుడు



### ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

ప్రైవేట్ పాఠశాలల కంటే సర్కారు స్కూళ్లలోనే అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్య అందిస్తున్నాం. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులను సిద్ధం చేశాం. ఇప్పటికే అన్ని పాఠశాలలకు ఉచిత బుక్స్, యూనిఫామ్‌లను పంపించాం. పాఠశాలల ప్రారంభం రోజు నే వీటిని విద్యార్థులకు అందేలా ఏర్పాట్లు చేశాం. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులపై ఒత్తిడి లేకుండా బోధన అందిస్తాం.

- డీఈవో, రామారావు


డోర్నకల్‌లో వరంగల్ డివిజన్ అగ్నిమాపక అధికారి భగవాన్ రెడ్డి

## అగ్నిమాపక కేంద్రంలో తనిఖీలు

డోర్నకల్, జూన్ 11 : డోర్నకల్ అగ్నిమాపక కేంద్రాన్ని వరంగల్ డివిజన్ అగ్ని మాపక అధికారి మామిడి భగవాన్‌రెడ్డి మంగళవారం తనిఖీ చేశారు. అగ్నిమాపక సిబ్బందితో స్క్వాడ్ డ్రిల్స్ , టెక్నికల్ డ్రిల్స్ చేయించడంతోపాటు రికార్డులను పరిశీలించారు. స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నాగేశ్వరరావు, ఎల్ఎఫ్‌లు చంద్రమౌళి, శ్రీనివాస్ డీవోపీ సంపత్, ఎఫ్ఎంలు మహేశ్, రాజేశ్వర్, హెచ్‌జీలు విశ్వనాథ, సతీశ్ పాల్గొన్నారు.


డోర్నకల్‌లో బస్సులో మంటలు రావడంతో నిలిపేసిన ఆర్టీసీ బస్సు

## ఆర్టీసీ బస్సులో మంటలు

డోర్నకల్, జూన్ 11 : డోర్నకల్ నుంచి బయలుదేరి ఖమ్మం వెళ్తున్న ఆర్టీసీ బస్సులో మంటలు చెలరేగాయి. బ్యాటరీల వద్ద షార్ట్ సర్క్యూట్ జరిగి ఒక్కసారి మంటలు రావడంతో డ్రైవర్ వెంటనే బస్సును నిలిపివేశాడు. బస్సులో ఉన్న 20 మంది ప్రయాణికులను కిందికి దించారు. స్థానికులు, ఆటో డ్రైవర్లు నీళ్లతో మంటలను ఆర్పివేశారు. బస్సు డ్రైవర్, కండక్టర్ ఖమ్మం డిపో అధికారులకు సమాచారం అందజేశారు.


గార్లలో సీహెచ్‌సీ ఆసుపత్రిలో ప్రసవం చేసిన వైద్యులు

## ప్రభుత్వ దవాఖానలో మెరుగైన వైద్యం

గార్ల, జూన్ 11: ప్రభుత్వ దవాఖానలో మెరుగైన వైద్యం అందుతున్నదని సీహెచ్‌సీ సూపరింటెండెంట్ డాక్టర్ రమేశ్ అన్నారు. మంగళవారం గోపాలపురం గ్రామానికి కంపాటి నాగమణికి ప్రసవం చేయగా ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ.. మండల కేంద్రంలోని సీహెచ్‌సీ దవాఖాన సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రోగులకు 24 గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హనుమంతరావు, డాక్టర్ సత్యనారాయణ, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.


తహసీల్దార్‌కు రవీందర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

## భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

గార్ల, జూన్ 11: గార్ల పెద్దచెరువు భూమిని కబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకురాలు గుండెబోయిన నాగమణి కోరారు. మంగళవారం ఆమె స్థానిక బీజేపీ నాయకులతో కలిసి తహసీల్దార్ రవీందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గార్ల పెద్ద చెరువు కింద 3వేల ఎకరాల భూమి సాగవుతుందని, కొందరు రెవెన్యూ అధికారుల అండదండతో చెరువు శిఖం భూమిని కబ్జా చేసి పట్టా చేయించుకున్నట్లు తెలిపారు. గార్ల పెద్ద చెరువును సర్వే చేయించి హద్దులు ఏర్పాటు చేయాలని కోరారు. బీజేపీ నాయకులు అజ్మీరా సుమలత, రాంబాబు పాల్గొన్నారు.

## మానసిక వేధింపులతో యువతి మృతి

**తగిన న్యాయం చేయాలని తండ్రి ఫిర్యాదు**

మహబూబాబాద్ రూరల్, జూన్ 11 : మానసిక వేధింపులతో యువతి మృతి చెందగా, న్యాయం చేయాలని ఆమె తండ్రి మంగళవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. బాధితుడు భూక్యా హుస్సేన్ కథనం ప్రకారం.. మండలంలోని సికింద్రాబాద్ తండాకు చెందిన భూక్యా హుస్సేన్, హక్కీ దంపతులకు ముగ్గురు ఆడ పిల్లలు. పెద్ద కుమార్తె అనిత (18) ఇంటర్ పూర్తి చేసి పట్టణంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో నర్సుగా ప్రాక్టీస్ చేస్తున్నది. ఈ క్రమంలో బొద్దుగొండ గ్రామానికి చెందిన దుస్స కార్తీక్‌తో పరిచయం ఏర్పడడం.. ఇద్దరు కలిసి బైక్‌పై హాస్పిటల్‌కు వెళ్లి వస్తున్నారు. కార్తీక్ తండ్రి జంపయ్య వారిని గమనించి అనిత ఇంటికి వెళ్లి తన కొడుకు వెంట ఎందుకు తిరుగుతున్నావని మందలించడంతో పాటు అనితను ఇష్టమొచ్చినట్లు దుర్భాలాడాడు. దీంతో మనస్తాపం చెందిన అనిత సోమవారం బావిలో పడి మృతి చెందింది. తన కూతురు మృతికి జంప య్య, అతడి కొడుకు కార్తీక్ కారణమని, తనకు న్యాయం చేయాలని హుస్సేన్ రూ రల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

## ముంపు నివారణకు చర్యలు చేపట్టాలి

వరంగల్/గిర్మాజీపేట, జూన్ 11 : వరద ముంపు నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని కమిషనర్ అశ్వి ని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. మంగళవారం నగరంలోని రామకృష్ణకాలనీ, ఎస్‌బీహెచ్ బ్యాంక్ కాలనీ, ప్రగతినగర్, సమ్మయ్యనగర్, నయీంనగర్ నాలా, బొక్కలగడ్డ, హనుమకొండ బస్ స్టేషన్ రోడ్ ప్రాంతాలు, రామన్నపేట 12 మోరీలు, ఎన్టీఆర్‌కాలనీ, సంతోషిమాతా కాలనీ, బీఆర్‌నగర్, డీకే నగర్, కడిపికొండ, గరీబ్‌నగర్, మైసయ్యనగర్, గాంధీనగర్ ప్రాంతాల్లో పర్యటించారు. క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన పనులపై అధికారులకు సూచనలు చేశారు. ఎస్ఈ కృష్ణారావు, సీఎంహెచ్‌వో డాక్టర్ రాజేశ్, డిప్యూటీ కమిషనర్లు రవీందర్, కృష్ణారెడ్డి, ఈఈలు రాజయ్య, శ్రీనివాస్, ఏసీపీ శ్రీనివాసరెడ్డి, సానిటరి సూపర్‌వైజర్లు సాంబయ్య, నరేందర్ పాల్గొన్నారు. అలాగే, వరంగల్ 28వ డివిజన్ లోతట్టు ప్రాంతాలు సాయినగర్, బృందావన, సంతోషిమాత, ఎన్‌టీఆర్ నగర్ కాలనీలను కమిషనర్ అశ్విని తానాజీ వాకడే మంగళవారం అధికారులతో కలిసి పరిశీలించారు. లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని స్థానికుడు, భద్రకాళీ ట్యాంక్‌బండ్ ఏరియా అధ్యక్షుడు మర్రి రవీందర్ సహా స్థానకులు కమిషనర్‌కు విన్నవించారు.


నాలా మ్యాప్‌ను పరిశీలిస్తున్న కమిషనర్ అశ్విని తానాజీ వాకడే